


# తెల్లవారింది

సింగరాజు రామచంద్రమూర్తి

తలుపు తీసిన మీనాక్షి బయట నిలబడివున్న మనిషిని చూసి తెల్లబోయింది. ఒక్కక్షణం పాటు తను చూస్తున్నది యదార్థమేనా అన్న సందిగ్ధావస్థలో పడిపోయింది. తేరుకునే లోగానే—

"ఏమిటే మీనాక్షి—నా రాక అంత ఆశ్చర్యం కలిగించుతోందా నీకు ? లోపలికి రమ్మనయినా అనకుండా బయటే నిలబడి మరీ తెల్లబోతు న్నావు ?" అన్నాడు సుందరం నవ్వుతూ.

చూస్తున్నది వాస్తవాన్నే అన్న నమ్మకం వచ్చింది మీనాక్షికి—కాని ఇంకా విస్మయం మాత్రం వదల్లేదు. "రా బావా !" అంది అలాగే చూస్తూ !

ఫక్కున నవ్వేశాడు సుందరం. "బాగుం దమ్మాయ్ నీ ఆతిథ్యం ! గుమ్మంలో అడ్డంగా నిల బడి—అందులోనూ సామాన్యమైనదానివా, బంతి పూలరథంలాంటిదానివి—'రా బావా' అని కనీసం తప్పుకోనయినా తప్పుకోకపోతే ఏమిటి నీ ఉద్దేశ్యం బెదిరి వెనక్కి పోవాలనా ! అవన్నీ మనదగ్గర కుదరవని తెలుసుగా—తప్పుకో" అంటూ ఆమె పక్కనుంచి లోపలికి పోయి కుర్చీలో కూర్చుని "హమ్మయ్య" అన్నాడు.

మీనాక్షి సిగ్గుపడి పోయింది. తను మరీ అంతగా బయటపడిపోయినందుకు !

లోపలికి వచ్చి "నిజం చెప్పాలంటే బావా, నా కిప్పటికీ ఆశ్చర్యం వదల్లేదు తెలుసా" అంది నవ్వుతూ అతనికి దగ్గరగా నిలబడి.

"ఒకసారి ముట్టుకు చూడరాదూ పోసీ— ఇంకా గృహిణివిగా మర్చిపోయావేం."

మీనాక్షి బుగ్గలు ఎరుపెక్కాయి.

"మంచినీళ్ళు పట్టుకొస్తా నాగు" అంటూ లోపలికి పోబోయింది.

"మీనా, మీనా—మనకి కావలసింది నీళ్ళు కాదు, అందులో కాస్త కాఫీ పొడి కొంచెం పాలు వేసిన కషాయం ! కొంచెం ఆలస్య మయినా సరే, దాని తయారీకి ప్రయత్నించు. నేనుకూడా వచ్చి వంటింట్లోనే కూర్చుంటాను. దగ్గరుంటే త్వరగా అవుతుందని నా ఆశ" అని లేచి నిల బడ్డాడు.

అసలు సుందరం రాకే మీనాక్షికి ఆశ్చర్యంగా ఉంది. దానికి తోడు అతను మామూలుగానే మాట్లాడటం మరీ వింతగా ఉంది ఆమెకి !

"ఊఁ, మాటమాటకి ఆలోచనలో పడి పోతావేం మీనాక్షి—పద, తాపీగా నీ సందేహాల్ని తీరుస్తాగా" అన్నాడు.

ముందు ఆమె, వెనక అతను వంటింట్లోకి నడిచారు. పీట ఒకటి వేసి "కూర్చో బావా, అయిదు నిముషాల్లో చేసేస్తాను" అంటూ కుంప టిలో బొగ్గులు వేసుకునేందుకు దొడ్లోకి వెళ్ళింది.

తాపీగా కూర్చుని సిగరెట్టు తీసి వెలిగించు కుని చుట్టూ కలియచూశాడు. పొందికగల 'గృహిణి చేయి' ప్రతి అంగుళంలోనూ కనబడు తోంది ఆ గదిలో. వంటిల్లు చిన్నదే అయినా తీర్చి దిద్దినట్టు సినిమాలో లాగా అందంగా మనస్సుకి హాయిగా అమర్చబడి ఉంది.... బరు వుగా నిట్టూర్చాడు సుందరం.

"నీకు పుణ్య ముంటుంది గాని సిగరెట్టు కాల్చకు బాబూ, ఇంటినిండా దుమ్ము పడు తుంది—పైగా దేవు డున్నాడు ఈ గదిలో" అంది లోపలికి వస్తూ మీనాక్షి.

"నాకు దేముడంటే నమ్మకం పోయింది మీనాక్షి—పైగా ఆయనకి ఏమి అయిష్టమో ఆ పనులే చేయ బుద్ధవుతోంది. దుమ్ము పడుతుం దంటావ్—ఒప్పుకున్నాను. కాని నాకోసం ఆమాత్రం ఓర్చుకోలేవూ ?"

మీనాక్షి నవ్వి "దేముడు నీకు అంత చెడ్డ చేశాడు బావా ?" అంది.

సరిగా ఆ ప్రశ్న వేస్తే బాగుండును అను కుంటున్నవాడిలా గబుక్కున అన్నాడు సుందరం—

"నాకు మరీచికలు చూపించి నన్ను తప్పు దారిన నడిపించాడు" నన్ను మోసం చేశాడు. జీవితంలో నవ్వపోయేట్టు చేశాడు."

మీనాక్షి మాట్లాడలేకపోయింది. ఒక ప్రశ్న ఆమెకి నోటిదాకా వచ్చింది. "మనం చేసేతులా చేసుకున్నదానికి దేముణ్ని అని ఏం లాభం ? అని" కాని, మాట్లాడలేదు.

ఒక్క క్షణం ఆలోచించి "మీ ఆయన సిగ రెట్టు తాగడా మీనా ?" అనడిగాడు సుందరం.



"తాగుతారు గావి దేముడి గదిలో మాత్రం
."

"పిలాగ చెప్పేవాళ్ళు నాకూ ఉంటే నేనూ
వాడిని కాదేమో!"

తొందరపడిపోయింది మీనాక్షి. "ఇంతకీ నువ్వు
ఎంతమంచి వస్తున్నట్టు ?" అంది మాట
మారుస్తూ.

"ఆఁ, అన్నట్టు అన్నీ చెబుతానన్నాగదూ!
ఎక్కడనుంచి మొదలుపెట మంటావు ? .... వి
ల్లి జరిగినంతవరకు తెలిసిందే కదా— తరువా
త చెప్పమంటావా ?"

మీనాక్షి తల వంచుకుంది. కాసేపు సుందరం
లా ఆమెనే చూస్తుండిపోయాడు. ఆ నిశ్శ
బ్దాన్ని భంగపరుస్తూ .....

"మీ—నా" అన్న పిలుపు వినబడింది బయట
ంచి.

సుందరం తెల్లబోయి మీనాక్షివంక చూశాడు.
నాక్షి సిగ్గుపడుతూ "ఆయనే!" అని లేచి
ళ్లింది.

"రాణిగారు తలుపులన్నీ తీసి వంటింటిలో
ండిపోయారు. దీనికి ...."

అతనింకా ఏమో అనబోతుండగానే మీనాక్షి
వస్తూ "మా బావ వచ్చాడు—ఆదే సుందరం
వ, మా మేనత్త కొడుకు" అంది.

ఆయన ఒక్కక్షణం ఆగి "ఓహో, బసీ—
వెళ్ళిపోయారా అప్పుడే" అన్నాడు ఆశ్చర్యంగా.

# తెల్లవారింది

మనసులో అతనితోటి పరిచయాన్ని కోరక పోయినా మీనాక్షి వివాహమాడిన అతను ఎలా ఉంటాడో చూద్దామన్న ఉత్కంఠతో సుందరం వంటింట్లోంచి బయటికి వచ్చి—

"నమస్కారమండి" అన్నాడు భాస్కరంవంక చూస్తూ.

"చాలా సంతోషమయిందండీ, మమ్మల్ని గుర్తుంచుకుని మీరు రావడం. మీరు మా మారేజీకి కూడా రాలేదు కదూ" అన్నాడు భాస్కరం సుందరంతో కరస్పర్శ చేస్తూ.

"కాళ్లు కడుక్కుని రండి, ఇద్దరికీ కాఫీ ఇస్తాను" అని లోపలికి వెళ్లిపోయింది మీనాక్షి.

"రాలేదండి" అని ఆపేశాడు—ఎందుకు రాలేదో చెప్పలేక.

"పోనీలెండి, ఇప్పటికయినా నాకు మీ దర్శనం ఇచ్చారు అంతే చాలు. మీ మాట ఎప్పుడూ చెబుతుంటుంది మా మీనాక్షి" అన్నాడు.

సుందరానికి అవ్యక్తానందం కలిగింది ఆమాటకి.

"మీరు కొన్నాళ్లు వైజాగ్‌లో పనిచేశారుట కదూ—మా ఫ్రండొకడు చెప్పాడులెండి!"

గతుక్కుమన్నాడు సుందరం—తెగిన తీగలని మీరో స్పృశించినట్లయింది.

"అక్కడ రిజైను చేసి కొన్నాళ్లకి ఢిల్లీ లాబరేటరీలో చేరారని మా మీనాక్షి చెప్పింది. కాబట్టి నన్ను గురించి మీకు తెలియకపోయినా మిమ్మల్ని గురించి వినిఉండడంవలన మీరు నాకు సుపరిచితులే!" నవ్వాడు భాస్కరం.

"కాఫీ అయిందండ్రా బాబూ—ఎక్కడో ప్లాటు ఫారంమీద పరిచయమయి, రైళ్లల్లో విడిపోయేవాళ్లలాగా అలా నిలబడే మాట్లాడతారేమండి. లోపలికి రండి" వంటింట్లోంచే కేకేసింది మీనాక్షి.

"చూశారూ సుందరంగారూ, వాళ్ల అన్నయ్య వాళ్లు వస్తే నేను ఎంతసేపు మాట్లాడినా పట్టించుకోదు—వాళ్లవాళ్లే కాబట్టి. ఇప్పుడు మనం మాట్లాడుతుంటే మీరూ, నేనూ ఏకమై తనమీద ఏం చెప్పుకుంటామోనని భయం దానికి!"

"చెప్పుకోండి — మీ ఇద్దరికీ బయట మంచాలు వేస్తాను, తెల్లవార్లూ చెప్పుకోండి. కాని చెప్పే ముందుమాత్రం ఒక్క విషయం గుర్తుంచుకోండి — చిన్నప్పటినుంచి కూడా మా బావ నా పార్టీయే!"

ఇద్దరూ నవ్వేశారు. కాని సుందరానికి మాత్రం మీనాక్షిమాటలు చాలా ఆశ్చర్యం కలిగించాయి. అసలు అతను వచ్చేప్పుడు రకరకాల అనుమానాలతో వచ్చి తలుపు తట్టాడు. మీనాక్షి గుమ్మంలోనే నిలబెట్టి "నేను అక్కరలేదు అన్న వాడికి నా యింట్లో పనేంటని?" అని దులిపేస్తుందేమోనని కూడా భయపడ్డాడు. మీనాక్షి తనతో మాట్లాడదనే నిశ్చయంతోనే కనీసం ఒక్కసారి చూసిపోదామన్న కోరిక చంపుకోలేక వచ్చాడతను. అటువంటిది ఆమెపట్ల తను ఊహించినవన్నీ అపోహలే అని తేలిపోయేందుకు ఆట్టేసేపు పట్టలేదు.

భాస్కరంతోపాటు మళ్లీ వంటింటిలోకి వెళ్లి కూర్చున్నాడు సుందరం, భాస్కరం కుంపటికి దగ్గరగా మీనాక్షిని ఆనుకుని కూర్చోవడం ఎందుకో అతనికి కష్టం కలిగించింది.

"ఏం బావా, మీ ఢిల్లీలో టీ తప్ప కాఫీ దొరకదటగా!" అంది మీనాక్షి కాఫీ కప్పు అందిస్తూ.

"ఎవరు చెప్పారు?"

"ఇదుగో ఈయనే!" అంది మొగుడ్ని బుజంతో పొడిచి.

సుందరానికి అవకాశం లభించినట్లయింది. భాస్కరం చెప్పినదాన్ని తీవ్రంగా ఖండించి తన విజ్ఞానం మీనాక్షికి ఎరుకపరుద్దామనిపించింది —

మాజీ బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ తండ్రీ రాన్‌ధాల్ఫ చర్చిల్ చాలా మర్యాదస్థుడని పేరు పొందారు.

ఒకరోజున క్లబ్‌లో ఆయన కొక చాదస్తుడు తారసిల్లాడు. అతడుకొండవీటి చాంతాడులాంటి కథ ఏదో చెప్పకుపోతున్నాడు. కొంతసేపు విన్నతరువాత రాన్‌డాల్ఫ్‌కు విసుగు కలిగింది. ఏదో వంక చెప్పి చల్లగా అక్కడినుంచి బయటపడి "ఆయన ఉపన్యాసం నువ్వు పూర్తిగా విను. నాకు పనుంది." అని క్లబ్ బంట్రోతుకు చెప్పి ఆయన వెళ్ళిపోయాడు.

ఎస్. జి. జ్ఞానం (మద్రాసు)

"నాన్సెన్స్! ఢిల్లీ అంతా గొడ్డుపోయిం దనుకున్నారా ఏమిటి? అక్కడ మన దక్షిణదేశంవాళ్లు ఎంతమంది ఉన్నారో తెలుసా? ఒక పేట నిండా ఇంచుమించు మనవైపువాళ్లే! అరవ సోదరులు పెట్టిన మద్రాసీ హోటళ్లు ఉన్నాయి. అక్కడ ఇంచుమించుగా మనవైపు హోటళ్లలో దొరికే భోజనం దొరుకుతుంది. అటువంటప్పుడు కాఫీ దొరక్కపోవడమా—ఇన్సల్ట్!" అన్నాడు తీవ్రంగా.

నిజానికి అతను కొత్తల్లో కాఫీ దొరక్క 'టీ' కి అలవాటు మార్చుకోలేక పడిన పాట్లు అతను మర్చిపోలేదు. కాని మీనాక్షిమీద ఒక అభిప్రాయం కలిగించిన భాస్కరంది తప్పని చూపించడమే ఉద్దేశ్యంగా మాట్లాడేశాడు.

"మరి మీరు అలా అన్నారేం?" అంది చిలిపిగా నవ్వుతూ మీనాక్షి.

భాస్కరం తెల్లముఖం వేసి "నేనేమయినా వెళ్లానా ఏడిశానా—ఎవరో ఇలాగే చెప్పడం వరకే!" అన్నాడు పట్టుబడిన దొంగలా.

అప్పుడు సిగ్గుపడ్డాడు సుందరం తన ఆవేశానికి!

"తాజ్ మహల్ చూశావా బావా?"

దీనిమీద ఇంతక్రితమయితే అరగంట ఉపన్యసించేవాడే గాని "ఆఁ వెళ్లాను" అని మాత్రం అని ఊరుకున్నాడు.

భాస్కరం నవ్వి "బాగానే ఉంది—నిన్ను కృష్ణా బ్యారేజి చూశావా అంటే ఎంత అందంగా ఉందో ఢిల్లీలో ఉన్నాయన్ని ఆగ్రా పోయావా అనడం అంత లక్షణంగా ఉంది" అన్నాడు.

"అలా అనుకుంటారు కానీండి ఈ ఊళ్లో బ్యారేజీని ఒక్కసారికన్న ఎక్కువ చూడని వాళ్లని నేను చూపించగలను. అలాగే నేను ఆగ్రా వెళ్లింది రెండుసార్లే.

"ఇంకా ఏఏ ఊళ్లు చూశావు బావా? ఉత్సాహంగా అడిగింది మీనాక్షి.

చిన్నతనం నుంచి ఆమెకి ఒక్కటే కోరిక—జీవితమంతా రైలుపెట్టెలో గడుపుతూ, ప్లాటుఫారం హోటళ్లలో తింటూ దేశమంతా తిరగాలని. సుందరం అంటుండేవాడు తను రైళ్లల్లో ఉద్యోగంచేసి అలా తిప్పుతానని .... ఎవరయినా ఊళ్లు చూసి వస్తే ప్రవరాఖ్యుడు ఋషి పుంగవుడ్ని అడిగినట్టు ఇద్దరూ కలిసి ప్రశ్నలువేసి సవిస్తరంగా చెప్పేదాకా ప్రాణం తీసేవాళ్లు.

ఆ విషయం తెలిసి ఉండటంచేత సుందరం తాపీగా సిగరెట్టు వెలిగించి తన యాత్రానుభవాల్ని చెప్పుకొచ్చాడు. వైజాగు, ఢిల్లీ, సిమ్లా నైనిటాల్, డార్జిలింగ్, కలకత్తా—ఈ వరస చెప్తుంటే మంత్రముగ్ధలా వింటోంది మీనాక్షి. ఆమె ఉత్కంఠ గమనించినకొద్దీ ఇంకా కళ్లకి కట్టినట్లు అన్నీ వర్ణించాడు.

"ఎంత అదృష్టవంతుడివి బావా—మేమూ, ఉన్నాం కూపస్థమండూకాల్లా!" అవన్నీ తల్చుకుంటూ ఉస్సురని నిట్టూరుస్తూ అంది మీనాక్షి.

"సరిగా ఆరునెలలపాటు తిన్న ఊళ్లో ఉండకుండా తిరిగానండి. అంతక్రితం యూనివర్శిటీలో ఉండగా దాచిన మూడువేలు హారతి కర్పూరంలా హరించిపోయింది. అప్పుడు వెళ్లి ఢిల్లీలో ఉద్యోగంలో చేరాను."

"అసలు ఆర్నెల్లు అలా ఉద్యోగం మానేసి ఎందుకు తిరిగారు—సరదాగానేనా!" అనడిగాడు భాస్కరం ఉండుండి.

మాట్లాడుతున్నవాడల్లా సుందరం గబుక్కున ఆపేశాడు. మీనాక్షి తల వంచేసుకుంది.

భాస్కరం లేచి నిలబడి "నే నిప్పుడే అలా వెళ్లి కర్వేపుల్లలు వేయించుకుని వస్తాను" అన్నాడు.

సుందరం కూడా "నేను కాసేపు పడుకుంటాను. వంటవగానే నిద్రలేపు మీనాక్షి! రెండు రోజులుగా నిద్ర లేదు, కడుపునిండా తిండి లేదు.

వినుంచరోయ్ కూరలు గ్రటా ముని కాలిని పెట్టుకు తండి — మీ అతిథేయుడు ఆపురావురు మంటు న్నాడు'' అని నవ్వేశాడు.

మీనాక్షి మాట్లాడకుండా బియ్యంచేట ముం దేసుకుంది.

పడుకుని సిగరెట్టు పొగలోకి చూస్తూ అను కున్నాడు సుందరం — "అవును, అన్నేళ్ళు ఎందు కలా తిరిగారు అంటే ఏమని చెప్పను—మీనాక్షి మాత్రం ఏమని చెప్పగలిగింది ? .... అంతలో అతనికి భాస్కరం మీనాక్షికి దగ్గరగా కూర్చున్న దృశ్యం గుర్తుకొచ్చింది. "అరవింద తన జీవితం లోకి తొంగిచూడకపోతే ఆ అదృష్టవంతుడు తనయేవాడు ! మీనాక్షి తన సొమ్మయేది ! ....

.... అవును, మీనా పుట్టినవాడు తన్ను వెంట బెట్టుకుని వెళ్ళిన అమ్మతో "పి కోడలు పుట్టిందే అమ్మాయ్ — ఒరేయ్ సుందరం నీ పెళ్ళాంరా" అంటూ ఎత్తుకొచ్చి చూపించింది అమ్మమ్మ. అప్పట్లో 'భార్య' అన్నదానికి అర్థం తెలియక పోయినా తెలిసే వయస్సు వచ్చేప్పటికి ఇంటా బయటా కూడా మీనాక్షి తన భార్యగా చలామణి అయిపోయింది.

ఉన్నది ఒక్క ఊరిలోనే కాబట్టి చనువుకి లోటులేదు. ముద్దబంతి పువ్వులా ఉండే మీనాక్షి తనకంటికి ఎప్పుడూ నిండుగా, అందంగా కన బడేది. అందరూ కలిసి తనకి ఆమె మీద హక్కులు దత్తపరచినట్టుగా మీనాక్షికి ఆజ్ఞలు జారీచేసేవాడు. ఎప్పుడయినా ఆమె తనమాట వినకపోతే కొట్టేసేవాడు కూడా ! ఆమె తిరగ బడి కొట్టబోతే అమ్మమ్మ వాళ్ళు "తప్పు, తప్పు —వాడే రేపు నీ మొగుడు. వాడేమన్నా అంటే మాకు చెప్పాలిగాని, బావని ఏమీ అనకూడ దమ్మా !" అని దాన్నే మందలించేవాళ్ళు.

మీనాక్షి సిగ్గుతో తలవంచుకుంటే తను విగర్వంగా నవ్వేశేవాడు —— చాలా మధురంగా గడచిపోయాయి ఆ రోజులు. మీనాక్షితోపాటు తొక్కుడుబిళ్ళలు, గచ్చకాయలు, చింతపిక్కలు ఆడి అన్యాయంచేసి ఓడించి చెవులు పట్టుకుని గుంజీలు తీయించేవాడు. పాఠాలు చెప్పే వంకతో గోడకుర్చీ వేయించేవాడు. "చూడమ్మా బావ ?" అంటూనే తన్ని అంటుకుని తిరిగేది. "అతనే మున్నా నీకూ యిష్టమే — మధ్య మధ్య అలా అరుస్తా వెందుకు ? అంత కష్టమయినదానివి అతనితో తిరగటం మానేయరాదూ ?" అనేది బామ్మమ్మ నవ్వుతూ.

పెద్దదయినతరువాత తన కంట పడేది కాదు. దొంగచూపులు చూసేది. ఎవ్వరూ చూడ నప్పుడు ఏ బావిదగ్గరో తను పట్టుకోవడం చేతికి చిక్కినట్లే చిక్కి 'అమ్మా' అని అరిచి వదిలించుకుని పారిపోయేది !

అమ్మ 'మూడు రోజుల తలవు' పెట్టినప్పు డల్లా "ఒరేయ్ సుందరం వెళ్ళి మీనాక్షిని పిలు చుకు రారా అనేది". నిజానికి ఆ కారణంకోసం తను వెళ్ళాళ్ళు ఎదురుచూసేవాడు.

ఇప్పటినుంచే నా కూతురుకి కోడంట్రికం తప్పు తున్నమాట ! దాన్నే అడిగి తీసుకెళ్ళవయ్యా అల్లుడు గారు" అని నవ్వేది అత్తయ్య.

అయినవాడుని తను లోపలికి వెళితే మని షెక్కడా కనబడేది కాదు. ఏ దొడ్డిదారినో అప్పుడే పరుగెత్తికెళ్ళిపోయేది. ఇహ ఆ మూడు రోజులు వాళ్ళవంటిల్లు ఒక కురుక్షేత్రంగా తయారయేది. అలవాటాల్లో సర్ది పెట్టుకున్నవన్నీ వంటింటినిండా పరిచేసి తిరగమోత వేయడానికి దొరికందినవన్నీ అందులోవేసి కలియబెట్టేసేది.

"అమ్మాయి మీనాక్షి, ఎలాగూ ఈ కూరని బొగ్గుల్లాగా వేయించావు కాబట్టి సాయంత్రం దీనికే కాస్త కిరోసనాయిలు కూడా తగిలించి కాఫీలు కాయరాదూ" అన్నా రొకసారి నాన్న గారు. విస్తట్లో వేసిన కూరని చూసి నవ్వుతూ.

తనమటుకు తను ఆ మూడు రోజులు మహో హడావుడిగా ఉండేవాడు. చిన్నతనంలో అయితే వంటింట్లోనే కూర్చుని మీనాక్షిని ఏడిపిస్తూండే వాడు. కాని పెద్దయాక నలుగురి ఎదటా అంత చొరవగా లోపలికి వెళ్ళేందుకు సిగ్గేసి కాలు కాలిన పిల్లిలా వంటింటి చుట్టూ తిరిగేవాడు.

"అమ్మా! నేనంటే నీకు ఇష్టమేనా! కుర్రాడు తల్లిని గోముగా అడిగాడు.

"నా బంగారు తండ్రివి కదూ! నీవు నాకు లక్షలుతో సమానం" తల్లి అమాయకంగా అన్నది.

"అయితే ముందు నాకో రూపాయి ఇవ్వు చూద్దాం!" అందిన అవకాశం జారవిడుచు కోరాదనుకున్నాడు బిడ్డను.

కోణంకి రామచంద్రయ్య (మద్రాసు)

అధవా లోపలికి వెళితే పొయ్యిమీదిది అలాగే ఉంచి దొడ్లోకి పారిపోతుండేది మీనాక్షి !

"ఓసి నీ సిగ్గు పట్టుబందలు కాను—మొన్నటి దాకా వాడివెంట తిరిగిన దానివి — అయినా ఇంకెన్నాళ్ళులే !" నవ్వుకునేది అమ్మ.

ఈ రకంగా గడిచిపోయింది ఇంటరుదాకా తన చదువు.

అప్పట్లోనే ఒకసారి పెండ్లిమాట కదిపాడు మావయ్య నాన్నగారితో. కాని, నాన్నగారు దేని కిప్పుడు ప్రాధాన్యం యివ్వాలో అన్నీ తూచి చేసే మనిషి కావడాన—

"చూడవోయ్ మోహనమూర్తి, వాడికి — దానికి ఏనాడో అనుకున్నదే కదా ! అందరం ఒప్పు కున్నదేను ! అటువంటప్పుడు తొందరపడటం ఎందుకు ? దూరంగా ఉన్నప్పుడు పరస్పరం ఆక ర్షణ పెరుగుతుందిగాని తగ్గదయ్యా ! .... వాడి చదువు పూర్తిగానియి. ఇంటర్ ఫస్టుక్లాసులో పాసయాడా, ఇంజనీరింగు ప్రయత్నిద్దాం. అది కాకపోతే ఆనర్సుకి వెడతాడు. "పెళ్ళినటన చదువు కొనసాగదని నా నిర్ణయం. ఇప్పుడు దాని వయస్సు మించిపోయింది లేదు — దానికి తొందర లేదు. ఇలాగే సరదాగా గడిచిపోనీయి చదువయే దాకా" అని నవ్వి "ఇందులో కొంత స్వార్థం కూడా ఉందోయ్ మోహనమూర్తి ! ఇప్పుడు వాడికి, దానికి పెళ్ళిచేసేశా మనుకో — ఒక్క అర్నెల్లు మనదగ్గర ఉంచినట్లే ఉంచి "వాడు పెళ్ళాంతో అన్నం బొత్తిగా సహించటంలేదు, 'డిప్రెషన్ వచ్చేట్టుంది' అని డాక్టరు అంటు న్నాడు" అని అయిదారు ఉత్తరాలు పెడతాడు, మీరే ఊహించుకోండి అన్నట్టుగా. దానివెంట మనం కాపరం పెట్టించక తప్పదు. అప్పుడు మీ అక్కయ్య పెట్టే 'మూడు రోజుల తలవు' లకి ఈ ముసలాడు చేయి కాల్చుకోక తప్పదు" అన్నారు.

మావయ్య నవ్వేసి "నేం లేకా బావగారూ" అన్నాడు.

"ఉన్నారయ్యా, కాని, కోడలుపిల్ల చేసినంత రుచిగా ఉండదుగా మా చెల్లెలు వంట."

అందరూ నవ్వేశారు.

ఫలితంగా చదువు పూర్తయేదాకా ఆమాట తలపెట్టకూడదని తీర్మానం అయిపోయింది. అది అప్పట్లో జరిగిపోయిఉంటే బాగుండునని తను అనుకున్నాడు కాని బయటికి అనగలిగిన ధైర్యం లేకపోయింది.

సిగరెట్టు కొత్తది తీసి వెలిగించాడు.

ఇంజనీరింగు సీటు రాకపోవడంతో ఆనర్సులో చేరాడు. తనకిమాత్రం కొత్త ఊరు వెడు తున్నానని కాని, కొత్త వాతావరణం అనుభవింప బోతున్నానని కాని లేశమయినా సంతోషం కలుగ లేదు.

ఆత్మీయులకి దూరంగా విసిరేసినట్టు ప్రతిక్ష ణం ఉన్న ఊర్లో దొరికినది చదువుతూ ఉండి పోవాలని ఉంది. కాని, నాన్నగారి మాటకి ఎదురు చెప్పలేక దైర్యంచేయలేక్కాడు తను.

ఊరు వదిలి హాస్టలుకు చేరుకున్న తొలినాళ మళ్ళీ శలవలు ఎప్పుడో చూసుకుని తను వచ్చి రోజులతో ఇంటికి వెళ్ళవచ్చే లెక్కకట్టి కాగితం మీద వేసుకునేవాడు. అక్కడనుంచి రోజు కొకటి చొప్పున కొట్టేస్తుండేవాడు. అంటే ఎప్పటి కప్పుడు సరిగ్గా ఎన్నిరోజు లుందీ తెలియాలన్న మాట ! చదువుకునేప్పుడు పదువుకున్నా మెంటా లిటీ ముళ్ళమీద ఉన్నట్టు గడిపేవాడు.

ఇక ఇంటికి బయలుదేరేరోజు పెద్ద పండుగ లాగా కనబడేది. అప్పుడు తన్ను తానే ప్రశ్నించు కునేవాడు. "మనసులోని ఈ ఆత్రుత అంతా కేవలం తలిదండ్రుల్ని చూపేందుకేనా" అని .... సమాధానంగా నవ్వేసుకునేవాడు.

తీరా ఇంతా కష్టపడి ఇంటికి చేరుకుంటే ఆ 'మహాతల్లి' ఒక పట్టాన కనబడేది కాదు. గంట గంటకీ పని ఉన్నవాడిలా వాళ్ళ ఇంటికి వెళ్ళినా బయటపడేదికాదు. చిన్నతనంలోలాగా "మీనాక్షి, ఏదత్తయ్యా" అని అడగగలిగిన ధైర్యం తనకిమాత్రం ఏదీ ? చివరికి ఏ దేవాలయంముందో లేక ఊరి బావిదగ్గరో

# తెల్లవారింది

దర్శనం అయేది. అటు ఇటు చూసి "ఉండు నీపని చెబుతా" నన్నట్లు తన చెవి మెలిపెట్టుకుని చూపించేవాడు.

"ఆఁ, ఏడిశావు లేవోయ్" అన్నట్లు నవ్వి చిన్నగా ఎక్కిరించి వెళ్ళిపోయేది!

అలా ప్రతి కలవలకి మొదటిసారి చూపులు గగనమయిపోయి మురిపించేది. తరువాత మాత్రం "అత్తయ్యా, పత్రికలు ఏమయినా ఉన్నాయా ?" అంటూ తయారయేది. తనవెంట పత్రికలు వస్తాయని తెలుసుకనుక.

ఒకసారి ఇంట్లో ఎవరూ లేనప్పుడు వచ్చి "అత్తయ్యా" అని పిలిచింది. గదిలో ఉన్న తనకి గబుక్కున ఒక ఆలోచన వచ్చి "ఇటు రావే అమ్మాయ్" అన్నాడు సాధ్యమయినంతవరకు తల్లి గొంతు అనుకరిస్తూ.

నిజమనుకున్నట్టుంది, మెల్లిగా దిక్కులు వెతుక్కుంటూ వచ్చింది. గదిలోకి రానిచ్చి అమాంతంగా పట్టుకుని "ఎన్నాళ్ళు దాక్కుంటావు ? నీ దర్శనం కోసం నేను దేవాలయాల దగ్గర నిలబడాలా ? అమాత్రం గుర్తుండనక్కరలా — నీడు అక్కడ అంతమంది స్నేహితుల్ని వదిలి వచ్చింది. నీ కోసమే పాపం" అని అన్నాడు.

"నిజంగావా !" అంది తలెత్తి కళ్ళు పెద్దవి చేసుకుని తన కళ్ళలోకి చూస్తూ.

తాను ఆ ప్రశ్నకి ఆశ్చర్యపోయి "మరి అబద్ధం అనుకున్నావా—ఇదుగో ఒట్టు" అని ఆమె అరచేయి గిల్లాడు.

సిగ్గుపడి తలవంచుకుని "ని జ ం గా నేను అదృష్టవంతురాల్ని బావా" అంది.

"ఆఁ, ఏమదృష్టమో — ఈ చదువుకోనిపిల్లని నేను చేసుకుంటావా ఏమిటి ?" అన్నాడు తను నవ్వుతూ.

"నేనూ చదువుతున్నాను లేవోయ్, రేపు హిందీ రాష్ట్రకి వెడుతున్నాను. హైగా అనర్చు చదువుతున్నాగా !"

"స్కూలు ఫైనలా !"

"ఇంతేనా తెలిసింది—నేను చదువుతే ఒకటేనా, నువ్వు చదువుతే ఒకటేనా" అని నవ్వి పారిపోయింది.

తను ముగ్ధుడయిపోయాడు.

ఇలా ఆనందంగా గడిచిపోతున్న రోజుల్లో తనకి అరవిందతో పరిచయమయింది—

అసలు కాలేజీలో ఉన్నా మీనాక్షిమీదే ధ్యాస ఉండటాన తను ఆడపిల్లలవంక ఆట్టే చూసేవాడు కాదు. స్నేహితులు "ఆ అమ్మాయి బాగుంటుంది, ఈ అమ్మాయి ముక్కు బాగుంటుంది" అని ఊహా చెప్పుకుంటున్నా ఆట్టే పట్టించుకునేవాడు కాదు. అటువంటిది తను ఫైనలియరులో ఉండగా ఒకరోజు లాబరేటరీ నుంచి వస్తుంటే—

"సుందరంగారూ" అన్న మృదువయిన పిలుపు వినబడటంతో ఒక్కసారి ఆగిపోయి వెనక్కి తిరిగి చూశాడు ఎవరా అని.


ఆకలి మందగించటం

ఆహారమందు రుచి లేకపోవటం కొంచెంగా జ్వరం మొదలైన గుణములు. పిల్లలలో లివర్, స్ప్లీన్ వ్యాధి సూచనలు కావచ్చు. వెంటనే జమ్మివారి సలహా తీసుకోండి.

జమ్మివారి లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

పరమౌషధము

వ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తించండి!

ఆకలి మందగించటం — అజీర్ణం — చిరాకుగా ఏడుస్తూండటం — కొంచెంగా జ్వరం — పొట్ట పెరగటం — తెల్లరంగుగా లేదా పచ్చగా విరేచనం.

జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు. వివరాలకు వ్రాయండి.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు: మద్రాసు-4.

బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — కుంభకోణం — లక్నో-1 — నాగపూరు-1 — పాట్నా-4 — తిరుచిరాపల్లి-2 — విజయవాడ-3 — విజయనగరం.





వేసంగి విసిగించితే రంజన్ ఆహ్లాదము నిచ్చును!


సుఖ జీవనమునకు

జీవిత కాలసహచరణి

Ranjan

16 DELUXE TABLE FAN

OSC SWANNECK MODEL


రంజన్

డీలక్స్, టేబిల్, సీలింగ్, కేబిన్, పెడస్టల్.

ఆంధ్రప్రదేష్ సోల్ ఏజంట్లు: P. విశ్వనాధం. గాంధీనగరం, విజయవాడ-3.

“నేను మీకు జూనియర్‌ని, ఈ ఏడే జాయి నయాను. నాపేరు అరవింద. మిమ్మల్నొక సాయం అడగాలని పిలిచాను” అంది.

మరో ఆడపిల్లను అంతదగ్గరగా చూడటం గాని, మాట్లాడటం కాని అతను ఎరగడు. మొదటగా అతన్ని ఆకర్షించింది ఆమె అందం. సహజంగా ఉన్న సౌందర్యానికి సరయిన వేష ధారణతో ఒంపులు పూర్తిగా దిద్దుకున్న ఆమె శరీరం మరింత ఆకర్షణీయంగా కనబడుతోంది. రెండవది ఆమెపేరు—‘అరవింద’.

మళ్లీ ఆ అమ్మాయే నవ్వి “మీ రికార్డులు నా కివ్వాలండి — పరీక్షలవగానే!” అంది.

అప్పటికిగాని తనిందాకనుంచి ఆమెవంక అదే పనిగా చూస్తున్నాడన్న విషయం గుర్తుకురాలేదు. తెప్పరిల్లి.

“ఓహో—నా రికార్డా! అవేమంత బాగుండవండి” అన్నాడు తొందరగా.

అరవింద మాత్రం చలించలేదు. “భలేవారే, దానికై నేను వచ్చానా మీ ఉద్దేశం! ఫోర్తియరు స్టూడెంట్సు ఇందాక లాబ్‌లో అనుకుంటున్నారు మీరికార్డులు బాగుంటాయని—మిమ్మల్ని అడగాల నీను. వాళ్ళకన్న నేను ముందు చొరవ తీసుకున్నాను. ఫస్టు కదూ!’.

అది కోరడంకాదు—ఆజ్ఞాపించడం!

“అలాగే—అంతగా మీరు కావాలంటే కాదన గలనా?’

“థాంక్స్” విందుగా అందంగా చేతులు జోడించింది.

ముత్యాలహారం మెడలో వేసినంత ఆనంద మయింది తనకి!

ఆ రోజు ఎన్నిసార్లు వద్దనుకున్నా ఆమెరూపం, మాట పదేపదే గుర్తుకురాసాగాయి. తన్ని తనే తిట్టు కున్నాడు — మీనాక్షికి అన్యాయం జరుగుతోందని! “ఆఁ, ఊరికే జ్ఞాపకంవచ్చిన ఆడవాళ్లంతా మనవా ళ్లయిపోతే ఇంకా లేనిదేముంది? అయినా అందంగా ఉన్న గులాబీని చూసి ఆనందిస్తున్నాం. అలాగే అందాన్ని గౌరవిస్తాము అంతవరకే!” అని తన్ని తను సమాధాన పరుచుకున్నాడు.

ఆనాళ హాస్టలులో అందరూ తన్ని అభినందించే వారే! “మనవాడిని అరవింద రికార్డు అడిగింది గురూ, ఎలాగయినా యూనివర్సిటీ ఫస్టు రావలసిన వాడని పసిగట్టేసింది దన్నమాట! అదృష్టవంతుడివి బ్రదర్, కాఫీలు సరికించు అందరికీ” అన్నారు.

మొదట వాళ్లమాటలకి అసహ్యంవేసినా తన మనస్సులోమాత్రం అవ్యక్తానందం పొందాడు.

“ఎవ్వరినీ లక్ష్యపెట్టనిది నిన్ను ప్రత్యేకించి వున్తకాలిమ్మని అడిగిందంటే ఏమిటోయ్ భగ వాన్లూ! మాబోంట్లు ఆ అమ్మాయి కటాక్షవీక్ష ణాలకోసం ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్నామో తెలుసా?” అని వాళ్లన్నప్పుడు తనకి తెలియకుండానే తను గర్వపడ్డాడు “అయితే అంత అపురూపమన్న మాట ఆమెచిరునవ్వు!” అని.

ఆ పరిచయం అంతటితో ఆగకూడదని భగవం తుడ్ని ప్రార్థించాడు. భగవంతుడు తనమొర విన్నాడు కూడా!

# తెల్లవారింది

ఆమెతోటి పరిచయం ఆ మరుసటి సంవత్సరం స్నేహంగా మారింది. ఆసర్సులో ఫస్టుక్లాసు, రాంకు రావడంవలన తను ప్రొఫెసరుదగ్గర ఎమ్మెస్సీకి రిసెర్చిలో జేరాడు. అరవింద రెండో సంవత్సరం ఆనర్సులోకి రావడం జరిగాయి. ఆసం వత్సరంలో మొదట లాబరేటరీ దగ్గర, వరండాల్లో చిరునవ్వులు బీచిలో “నమస్తే ఎందాకా” లుగా రూపొంది ఆతరువాత కలిసి బీచికి వెళ్ళడంగా మారింది.

అనుక్షణం తను మీనాక్షికి ఏదో అన్యాయం చేస్తున్నానని అనుకుంటూనే అరవిందతో పరిచయం పెంచుకున్నాడు. చివరికి ఆ సంవత్సరం ఎమ్మెస్సీ పూర్తయేసరికి తన మనస్సుని ఒకచోట కేంద్రీక రించకపోతే ఈ ఆకర్షణలోపడి కొట్టుకుపోతానని భయపడ్డాడు కూడా! అందుకే ఇంటికివెళ్ళిన వెంటనే ముహూర్తం పెట్టించేయమని అడిగేద్దా మనుకున్నాడు. కాని భగవంతుడు కూడా దానికి ఒప్పుకోలేదు.

అమ్మమ్మ పోవడంతో సంవత్సరందాకా పెళ్ళి వీల్లేదని తీర్మానించారు.


ఇటువంటి సాకులకోసమే ఎదురుచూస్తున్న అతను మనసులో తృప్తిగా నిట్టూర్చాడు. “నీ ప్రయత్నలోపం లేదు. ఈక్షణంలో కట్టుకుంటే మీనాక్షి మెడలో తాళికట్టేసేవాడిని కాని ఈఅవాంతరం వచ్చింది. కాబట్టి దేముడికికూడా మాఇద్దరి వివా హం ఇష్టంలేదన్నమాట! “అని తీర్మానించుకొని సంతృప్తిపడ్డాడు. వెంటనే ఆమనస్సు అరవింద మీదికి పోయింది. ఎంతో ప్రయత్నంమీద అరి కట్టున్న తన మనస్సుని అరవింద పూర్తిగా ఆక్ర మించుకుంది.

ఇద్దరినీ పోల్చుకున్నాడు. మీనాక్షిలో మామూలు అందం మాత్రమే ఉంటే అరవిందకి ఆకర్షణ, విద్య ఇవన్నీ తోడయాయి. తను చదువుకున్నవాడు. అదృష్టం బాగుంటే ఫారిన్ పోవడంకూడా ఖాయం. కాబట్టి తన భార్యకూడా బాగా చదువుకున్నదై ఉండాలి. ఇందులో మీనాక్షిని అన్యాయం చేయడం అన్న ప్రసక్తేలేదు. అంతగా ఉంటే తనకన్న అన్ని విధాలా ఎక్కువ ఆస్తిపాస్తులున్న వాడిని తనే వెతికి తెస్తాడు ఆమెకి!” తర్కించుకుని ఒకనిర్ణయానికి వచ్చాడు.

అక్కడినుంచి మరింత స్వేచ్ఛగా అరవిందతో తిరగసాగాడు. ఆమె ఫైనలియరులో ఉండగా తను డాక్టరేటుకి రిసెర్చిచేస్తూ డిమాన్‌స్ట్రేటరుగా పనిచేస్తున్నాడు అక్కడే.రోజూ ఇద్దరూకలిసి షికార్లకి, సినిమాలకి పోతూండేవారు. యూనివర్సిటీ అంతా తమిద్దరి విషయం నిశ్చయమైపోయినట్టే తీర్మా నించుకుని కలిసి తిరుగుతున్నా ఆట్టే పట్టించుకునే వారు కాదు. కాకపోతే అరవిందతో కలిసి తను ఉండగా తన మిత్రుల కండ్లలో ప్రస్ఫుటంగా కనబడే ఈర్ష్యకి మాత్రం తన నవ్వుకునేవాడు! అరవింద అంత అందమయినది! తను ఏనాడో

మహాపుణ్యం చేయబట్టే ఇంతటి అందం తనదవు తోందని మురిశాడు!

అరవిందకి పెద్దపరీక్షలు ఇంకొక నెల ఉన్నా యనగా ఇంటి దగ్గరనుంచి తనకి వైరొచ్చింది— బయలుదేరి రమ్మని. దాని అంతరార్థం ఊహిం చేందుకు తన కాట్టేసేపు పట్టలేదు కూడా! “ఏముంది, నేను మీనాక్షిని చేసుకోలేనని, అర వింద నా సర్వస్వం అని చెప్పి తిరుగుబండి ఎక్కేస్తాను. నాన్నగారు కోప్పడతారు! .... ప్చ్, ఏం చేదాం—ఎంత కాకపోయినా ఇంకో రెండు మూడేళ్లలో డాక్టరేట్ కాబోతున్నవాడిని ఇంత భయం దేనికి ?”



స్నేహితురాలిలా నవ్వి "నీకా పరీక్షలు ఎప్పటికి వస్తాయి కదూ!" అని దీనంగా అడిగిన అర విందతో "ఎల్లుండి సాయంత్రం వీధిలో నీతో ఉండనా" అని చెప్పి వెళ్ళిపోయాడు. అనుకున్నట్టు గానే విషయం కదిపారు నాన్నగారు—

"మీ అమ్మమ్మ పోయి సంవత్సరం పూర్తి కావస్తోంది. కాబట్టి రేపు వేసవికాలంలో ముహూర్తం పెట్టించేస్తున్నాను. నీతో ఊరికే చెబుదామని పిలిపించాను" అన్నారు.

ఎంతగా మాటలు వల్లెవేసుకున్నా ఆయన ముందు మాట్లాడటం తన కెప్పటికీ పెద్ద పరీక్షవంటిదే! కాని తప్పదు జీవితసమస్య—"నాకీ పెళ్లి వద్దు" అన్నాడు గొణుక్కుంటు న్నట్టు.

ఇంట్లో హాహాకారాలు చెలరేగాయి. ఏదో కలలోనైనా ఊహించనిది జరిగినట్టు ఎక్కడివా ళ్లక్కడ స్తంభించిపోయారు. కాని నాన్నగారు మాత్రం ఈ సమాధానం ముందే ఊహించిన వారిలా—"ఈ వ్యవహారం కొంత వినబట్టే ఇలా నిన్ను పిలిపించాను—తాడో పేడో తేలుద్దామని! ఏమిటిరా మీనాక్షిలో లోపం—బంగారంలాంటి పిల్ల! మొదటినుంచీ నువ్వే తన సర్వస్వం అని నమ్మిందే. ఇప్పుడు నువ్వు కాదంటే దాని జీవితం ఏమయిపోవాలి? ఊరు, వాడా అందరికీ తెలుసాయె మీరిద్దరూ కలిసి తిరగడం — ఇప్పుడు దాన్నెవడు చేసుకుంటాడు? వెధవ్వేషాలు వేయకు" అన్నారు గట్టిగా.

తనకి కూడా మొండిధైర్యం వచ్చింది.

"నేను చదువుకున్న పిల్లని చేసుకోవా లను కుంటున్నాను" అన్నాడు.

"అవునవును. అక్కడ దేవతిని పట్నాపుటగా కులం, గోత్రం లేనిదాన్ని — దానితో ఊరేగు. ఇదుగో చెబుతున్నాను విను. పెద్దవాళ్ల మాటని కాదన్నవా డెవడూ బాగుపడడు. మీనాక్షికి ఏం లోపం చూపించగలవురా? అందం తక్కువా? తక్కువంటే నీకు కళ్లు లేవన్నమాట. స్కూలు ఫైనలుదాకా చదువుకుంది. సంసారులకి అంత కన్న చదువెందుకు? మనసు తెలిసిన పిల్ల! అయినా క్రితం సంవత్సరందాకా లేని లోపం మీనాక్షిలో నీకేం కనబడిందోయ్? నేను వేరే చెప్పేదేముంది. నామాట కాదనినవాడు నాకు కొడుకు కాదు. నేనయినా నిన్ను కానిపని చేయ మనటంలేదు. ఇన్నాళ్ళు నువ్వు ఒప్పుకున్నదాన్ని చేసుకోమంటున్నాను. ఇక వెళ్లు" అని ఆయనే వెళ్లిపోయాడు.

అమ్మ, మావయ్య—అంతా తన్ని నానా మాటలూ అన్నారు. ఏడ్చారు. నానా రభస అయింది. ఎరుగున్నవాళ్ళచేత చెప్పించారు.— కాని వారందరినీ చూస్తుంటే జాలి కలుగకపోగా "ఈ సన్నివేశాన్ని ఎదుర్కొ గలిగాను. ఇక నాకు భయం లేదు. అరవింద నాది" అని సంతోషపడ్డాడు కూడా.

"బావని తప్ప ఇంకెవరినీ చేసుకోను" అని వయసొచ్చిన పిల్ల అలా తెగేసి చెబుతుంటే ఇప్పుడు నువ్వు కాదంటే దాన్నింకెవరు చేసు కుంటారు?" అన్నాడు మావయ్య.

# తెల్లవారింది

తను మాట్లాడలేదు.

రాత్రి పడుకునున్నప్పుడు తన పాదాల మీదుగా వెచ్చగా ఏదో పడినట్లయి గుబుక్కున మెలకువ వచ్చింది. లేచి చూశాడు.

మీనాక్షి!

"నువ్వా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"అవును బావా — ఈ పాదాలదగ్గర నాకు చోటిస్తావని ఇన్నాళ్ళ కలలు కన్నాను. ఇప్పుడు.." అని ఆపేసింది.

ఆ చీకట్లోనే కళ్లలో నీళ్ళు సుళ్ళుతిరగడం

---

అందరికంటే సంతోషంగా ఉండేవా రెవరు? అన్న ప్రశ్నకు సమాధానం కోరుతూ ఒక పత్రికపోటీ నిర్వహించింది. బహుమతిపొందిన సమాధానాలు ఇవి:

1) తృప్తికరంగా తన పని పూర్తిచేసుకుని ఈలవేస్తున్న కళాకారుడు.

2) ఇసుకతో ఇళ్లుకడుతున్న బాలుడు.

3) రోజంతా నౌకరీ చేసి, సాయంత్రం పాపాయికి నీళ్లు పోస్తున్న తల్లి.

4) ప్రమాదకరమైన ఆపరేషన్ చేసి రోగిని రక్షించి వచ్చిన డాక్టరు.

సి. తిరుమలేశ్వరరావు (ఒంగోలు)

---

గమనించాడు కాని చలించలేదు—తను ఈ ఆవేశా లకి లొంగిపోకూడదు అనుకుని గుండె దిటవు పరుచుకున్నాడు.

"నువ్వు పొద్దున అన్నమాటలు నిజమేనా బావా?" అంది జాలిగా.

"అవును మీనాక్షి, కలిసి చిన్నతనంనుంచి తిరిగాం—అందువలన నువ్వే నా భార్యవి అన్న దృష్టితో చూశాను ఇన్నాళ్ళు. కాని, నీకన్న అన్ని విధాల అధికమయినవ్యక్తి నాకు లభ్యమయిన ప్పుడు ఇది నా తప్పంటావా?" అనడిగాడు.

"కాదు బావా—ఎన్నటికీ కాదు. నువ్వు సుఖంగా ఉండటమే నాకు కావలసింది" అంది.

ఆమాటలకి సంతోషించాడేగాని దాని వెనక పిల్లాంటి స్వార్థ త్యాగం ప్రకాశించేందుకు అతనికి భయం వేసింది.

"చూడు మీనాక్షీ, నీక్కాబోయే వాళ్ళను అన్ని విధాలా మంచివాడిని చూసే బాధ్యత నాదే! సరేనా?"

పేలవంగా నవ్వి "కృతజ్ఞురాలిని బావా, ఈ మాటలు నీ నోటివెంట విందామని వచ్చాను. సెలవు" అని చీకట్లోకి జారిపోయింది.

కొండంత బరువు దింపినంత ఆనందమయింది తనకి. అరవిందకి తనకి మధ్య ఇక ఏటువంటి అడ్డంకులు లేవు.

మర్నాడే ప్రయాణమై వైజాగ్ వచ్చాడు. తన్ని చూడగానే—

"రక్షించారు — నా పరీక్షలయ్యేదాకా రారేమో నని భయపడుతున్నాను" అంది అరవింద నవ్వుతూ.

బెదిరిన లేడిలాంటి ఆమె చూపులకి తన్మయు డయిపోయాడు. జరిగినదంతా చెప్పేద్దామను కున్నాడుగాని పరీక్షలముందు ఆమెను 'డిస్టర్బ్' చేయకూడదని మానేశాడు.

ఆమెతోబాటు రాత్రింబవళ్ళు మేలుకుని పాఠాలు చూరిపోశాడు.

"మీరు చాలా శ్రమపడుతున్నారు" అనేది మధ్య మధ్య అరవింద.

తను నవ్వుకునేవాడు. ఈ శ్రమ ఎవరికోసం? తనకోసమే! భలానా అతని భార్య ఫస్టుక్లాసు ఆనర్సు అంటే ఎంత గర్వకారణం!

లాబరేటరీలో తను డిమాన్‌స్ట్రేటరు గాబట్టి ప్రాక్టికల్సు నాలుగు పరీక్షలకి అనుక్షణం ఆమె పక్కనే ఉండి చక్కని ఫలితాలు తెప్పించాడు.

ప్రొఫెసరుకి కూడా తనంటే అభిమానం — తను రిసెర్చి చేస్తున్నది కూడా ఆయన దగ్గరే! అందుకనే పరీక్షలయ్యాక తన్ని పిలిచి "వ్వాట్ మిస్టర్ సుందర్, మీ అరవిందకి క్లాసు తెప్పి స్తున్నారే!" అన్నాడు నవ్వుతూ.

తను కూడా నవ్వి "నాదేముంది సార్, మీవంటి వారి దయ ఉంటే క్లాసు ఎంతసేపు" అన్నాడు— —'ఆ దయ' ఉంచమన్నట్టుగా.

అరవిందకి యూనివర్శిటీ సెకండు వచ్చింది! ఆనాడు తాను ఎంతో ఆనందించాడు. ఊరెళ్లిన అరవింద ఎప్పుడు వస్తుందా తన మనస్సులోనిది చెప్పేసి ఆ కాస్త అయిందనిపించుకుందామని ఎదురుచూశాడు.


వస్తూనే అంది అరవింద. "మీ సహాయానికి కృతజ్ఞురాలిని. మిస్టర్ సుందర్—బెంగుళూరులో సీటొచ్చింది. అక్కడికి వెళ్లిపోతున్నాను" అని.

తను తెల్లబోయాడు. అంతలోనే సర్దుకుని తన మనస్సులోని విషయాన్ని బయటపెట్టి "మనిద్దరి పెళ్లి ఎప్పుడెప్పుడని అంతా అడుగు తున్నారు అరవిందా — నేను నీకోసం ఎదురు చూస్తున్నాను" అన్నాడు.

"క్షమించండి సుందరంగారూ—మీతో చను వుగా తిరిగి అందరికీ అటువంటి అభిప్రాయం కలిగించినందుకు చాలా బాధపడుతున్నాను."

అదిరిపడ్డాడు తను "అంటే?" అన్నాడు.

(సశేషం)




(గత సంచికతరువాయి)

"జీవితంలో భగవంతుడు మా కుటుంబానికి చాలా అన్యాయం చేశాడు సుందర్! పాకిస్తానులో మా సిటీలో డాక్టరుగా చాలా బాగా సంపాయిస్తుండేవారు. కాని దమ్మిడీ వెంట తీసుకు రాకుండా భారతదేశం వచ్చాం. అప్పటికే మా నాన్నగారు పెద్దవారు. అయినా నిరాశపడకుండా తిరిగి ఢిల్లీకి యువకులగా ఒక క్లినిక్ ప్రాక్టీసు పెట్టారు. కొంచెం స్థిరపడుతున్నామని ధైర్యం వస్తుండగా గవర్నమెంటు మేమున్న ఊరును పాకిస్తానుకు బదలాయించింది. మళ్లీ మేము కాందిశీకులముగా కలకత్తా చేరుకున్నాము. కాని నాన్నగారు జీవితంలో తగిలిన ఈ రెండు దెబ్బలతో పూర్తిగా మారిపోయారు.

అలా మమ్మల్ని నాశనంచేసిన విధితో పోట్లాడటమే నా ధ్యేయం. అందుకనే మీతో చనువుగా తిరిగి నా లక్ష్యం నెరవేర్చుకున్నాను. అంతకన్న నాకు మరేటువంటి ఉద్దేశం లేదు. ఎప్పటికయినా నా స్వశక్తితో మా కుటుంబం కోల్పోయిన సిరి సంపదల్ని సంపాయించగలిగితే మా నాన్నగారు మామూలు మనిషి అవుతారని నా ఆశ—నా కుటుంబంలోని ప్రతిఒక్కరి కోరికా!"

తనకి ఒళ్లు మండిపోయింది. ప్రీతి మోసం చేసింది—సుకుమారమయిన ఆమెలో ఇంతటి గూఢాలోచన ఉందా అని ఆశ్చర్యపోయాను.

"నువ్వు నన్ను ఇంత అన్యాయం చేస్తావనుకో లేదు. అరవిందా—నువ్వే నా సర్వస్వమని నమ్మిన నన్ను ఇలా మోసం చేస్తావా?" అన్నాడు కోపంగా.

కాని ఆమెమాత్రం చలించలేదు.

"ఈ మాటలు నన్నునే ముందు మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. ఒకసారి మీ రూములో ఉత్తరం ఒకటి చదివాను. తరువాత కొద్దిగా మిమ్మల్ని గూర్చి విన్నాను. మీరు తన సర్వస్వం అని నమ్మిన అమ్మాయిని అన్యాయం చేసినప్పుడు ఆ అమ్మాయి ఎంత బాధపడిందో ఊహించారా? .... ఇందులో మోసం లేదని గ్రహించండి. ప్రతివారు అంత కన్న ఉన్నతమయిన లక్ష్యం కోసం, అవకాశం కోసం ఆశపడుతూంటారు. అంతే. మరి సెలవు. ఇవాళే బెంగుళూరు వెళ్లిపోతున్నాను."

ఒక్కక్షణంపాటు ప్రొఫెసర్కి చెప్పి ఆ అరవిందకి పర్సైన శిక్షవేయాలని అనుకున్నాడు. కాని, ఎందుకంటే ఏమనిచెప్పగలడు?

తనకి ప్రపంచం తల్లక్రిందులుగా కనబడింది. తను నమ్ముకున్న భూమి తన కాళ్లక్రిందే బీటలు వారి పగిలిపోయింది. దేముడు తనకి శిక్షకాక్ష లేదు. అయినా అందరిని కాదని, మనసిచ్చిన మీనాక్షిని తిరస్కరించి .... అంతలోనే చిన్ననాటి మీనాక్షి జ్ఞాపకం వచ్చింది. ఆమె రూపం, మాటలు .... "పాదాల దగ్గర చోటిస్తారని ఇన్నాళ్ళ కలలు గన్నాను" అని అంటుంటే దీనంగా ఆమె ముఖం—కళ్లకి కట్టినట్టు గుర్తుకు వచ్చాయి.

"అరవింద నాకు కళ్ళు తెరిపించింది. గుడ్డి వాడినయి మీనాక్షిలాంటి రత్నాన్ని కాదన్నాను. ఏమయినా సరే మీనాక్షిని నాదాన్ని చేసుకోవాలి, "నా తప్పు క్షమించు మీనా" అంటే తప్పకుండా నా గుండెలమీదికి వాలిపోతుంది. మీనా మనస్సు నాది. అది ఏ క్షణంలో అడిగినా నా కిచ్చేస్తుంది. ఆమె హృదయంలో నాకు శాశ్వతమయిన స్థానం ఉంది." పిచ్చిగా గొణుక్కుంటూ రూముకి వెళ్లాడు.

ఇంటికి వెడదామని బట్టలు సర్దుతుంటే వారంక్రితం వచ్చి తనదృష్టిని ఆకర్షించలేకపోయిన శుభలేఖ టేబుల్మీద కనబడింది. తీసి చూశాడు.

ఛళ్ళుమని కొట్టినట్టయింది—

"చి. సౌ. మీనాక్షిని చి. భాస్కరంకి ఇచ్చి .... వివాహం" అక యింకా చాలక ముహూర్తం చూశాడు.

అయిపోయింది. మీనాక్షి మరొకరి అర్ధాంగి అయిపోయింది!

ఈమాట అనుకున్నకొద్దీ తను పోగొట్టు కున్న వస్తువు ఎంతవిలువైనదీ తెలియరాసా గింది. జుట్టు పీక్కున్నాడు. ఏడిచాడు. ....

ఇంటికి వెడదామని సర్దుకున్న పెట్టె పట్టు కుని స్టేషనుకి బయలుదేరాడు .... ఆర్నెల్లు తిరి గాడుగాని దేనికోసమయితే తిరిగాడో ఆ మన శ్శాంతి మాత్రం మృగ్యమయిపోయింది. ఎక్కడ కంటికి అందమయిన ఆడపిల్ల కనబడినా మీనాక్షి గుర్తుకువచ్చేది. జంటలుగా పోతున్న దంపతు లలో తన్ని, మీనాక్షిని ఊహించుకునేవాడు. ఈ క్షోభ భరించలేక ఇక్కడికే వచ్చేశాడు.

ఇలా రావడంతో తన ఉద్దేశ్యం ఏమిటో క్షుణ్ణంగా తనకే తెలియదు. కాని ఒకటి మాత్రం నిజం—మీనాక్షిని చూడనిదే తను బ్రతకలేడు.

గదిలో దీపం వెలగడంతో గబుక్కున లేచి కూర్చుని టవలుతో ముఖం తుడుచుకున్నాడు.

"మేలుకునే ఉన్నావా బావా ? నిద్రపోతున్నా వనుకున్నాను. బయట వర్షం కూడా పడుతోంది. ఈయనింకా రాలేదు." అంది మీనాక్షి.

సుందరానికి ఒళ్లు మండిపోయింది—

"ఏం మీ ఆయన పసిపిల్లాడనుకున్నావా ? వస్తాడులే" అన్నాడు హేళనగా.

ఆమె మాత్రం అలా నిలబడి వీధివంక చూస్తూనే ఉంది.

తీసిఉన్న గుమ్మంలోంచి ఆమెమీదుగా, చల్లటి గాలి లోపలికి వస్తోంది. అలలు అలలుగా పమిట చెరగు బావుటాలాగా ఎగిరిపడుతోంది. ముంగురు లని వెనక్కి తోసుకుంటూ నిలబడిఉన్న మీనాక్షి మోహనరూపం సుందరాన్ని ముగ్ధుడ్ని చేసి మనస్సు లోని బాధని ద్విగుణీకృతం చేసింది.

"ఇలా నాకోసం ఎదురుచూస్తుండేది !" అను కున్నాడు.

వర్షంలో తాపీగా తడుస్తూ లోపలికి వచ్చిన భాస్కరాన్ని చూసి కంగారుపడిపోయింది మీనాక్షి.

"నేను అనుకుంటూనే ఉన్నాను—ఇలా తడిసి వస్తారని ! అయినా ఏమంత కొంపలంటుకు పోయాయని, వర్షం తగ్గాక రాకూడదా ! లేకపోతే రిక్షామీద రాకూడదా? ఏంమనిషమ్మ బాబూ !" అంటూ అతన్ని కుర్చీలో కూర్చోపెట్టి పమిటచెరుగుతో అతని తల తుడవసాగింది.

సుందరం తల తిప్పేసుకున్నాడు.

"మా బావ అన్నాడు—మీ ఆయన ఏమయినా పసిపిల్లాడా అని. చూశావుగా బావా, నువ్వ యితే యింత నిర్లక్ష్యంగా తడుస్తావా ?"

"ఇంటిదగ్గర పమిటచెరుగులుపెట్టి తుడిచే ఆడవాళ్ళుంటే ఏ మగాడయినా తడుస్తూ రావ టానికి జంకడు !" అన్నాడు.

భాస్కరం నవ్వి "వెల్ సెడ్ — విన్నారా రాణి గారు, ఆడది గారాబం చేసినంతకాలం మగాడు బిడ్డకాన్నే వరిస్తాడు."

భాస్కరాన్ని చూస్తుంటే ఎక్కడలేని అసూయా కలగసాగింది సుందరానికి. ఏమిటి ఇతగాడి ఆధిక్యత తనకన్న? అందమయినవాడా ? తనకన్నా ఎక్కువ ఆస్తి ఉందా? చదువు, ఉద్యోగం—ఎందులోనూ తన కన్నా అధికుడు కాడే. మరి ఇతన్ని అదృష్టం ఎలా వరించింది ? తను కలలుకనే జీవితం ఇతని సొంతం అయింది !

"మీకు జీతం ఎంతిస్తారండి ?" అన్నాడు ఉండుండి సుందరం—ఎందుకో మీనాక్షి ముందు తన ఆధిక్యతని ప్రదర్శించుకోవాలని అనాలోచితం గానే అడిగేశాడు ఈ ప్రశ్న.

భాస్కరం కూడా ఆశ్చర్యపోయాడు—ఆడ దాన్ని వయస్సు, మగాడ్ని జీతం అడగకూడదని తెలిసుండిన సభ్యత కలిగిన మనిషి ఇటువంటి ప్రశ్న వేశాడేమా అని.

అయినా నవ్వుతూ "మీది ?" అనడిగాడు.

చెప్పాడు సుందరం చాలా యాదృచ్ఛికంగా చెప్పినట్టు !

"అందులో మూడవవంతు నాది" అన్నాడు భాస్కరం. నవ్వుతూ అన్న ఆ మాటల్లో బాధ ధ్వనించింది.

మీనాక్షి తల వంచుకుంది.

కాసేపు నిశ్శబ్దం ఆవరించుకుంది.

తనడిగినదానికి సుందరం సిగ్గుపడ్డాడు !

ఇద్దరు స్త్రీలు హఠాత్తుగా
స్నేహితులయ్యారంటే, మరొక
ఆ కొం ఎవరో ఇద్దరు మిత్రుల్ని
కోల్పోయిందన్నమాట !

ఆర్. చక్రధరరావు (ఖర్గపూర్)

మర్నాడు ముగ్గురూ సినిమాకి వెళ్లారు. సినిమా చూస్తున్నాడన్నమాటేగాని సుందరం మనస్సు గతం నెమరువేసుకుంటోంది—

అనర్స్ మొదటి ఏడు చదువుతూ శలవలకి తను ఇంటికి వచ్చాడు. బెజవాడలో బంధువుల ఇంట్లో పెళ్లని చెప్పి అందరూ అక్కడికి వెళ్లారు. జనాభా అంతా పెళ్లిసందడిలో మునిగి ఉంటే తనుమాత్రం మీనాక్షిని వెదికి పట్టుకుని పనున్న వాడిలా వీధిలోకి తీసుకొచ్చి బలవంతాన రిక్షా లోకి ఎక్కించి సినిమాకి తీసుకెళ్లాడు. బయటికి "ఒద్దు బావా, బావుండదు" అని అంటున్నా మీనా క్షికికూడా అది ఇష్టమేనని ఆమె ముఖమే చెప్పింది. దానికితోడు తెలిసినా ఎవ్వరూ ఏమీ అనరన్న ధైర్యం తనకి మొదటినుంచీనూ.

ఆనాటి సినిమాని జన్మలో మరిచిపోలేదు తను. బొమ్మ చూసిన పాపాన పోలేదు—ఒక్క ముక్క వినలేదు. మీనాక్షితో మాట్లాడటమే సరిపో యింది. ఏరి కోరి పాతసినిమాకి తీసుకురావడాన తమ విషయం పట్టించుకున్నవారూ లేక పోయారు.

గతంలోంచి బయటపడి పక్కకి చూశాడు. మీనాక్షి భర్తవైపుకి ఒరిగి అతనితో ఊసూ మాట్లాడేస్తోంది !

సుందరానికి ఎవరో వెన్నులో పొడిచినట్టయింది!

అంతలోనే భాస్కరం "కాస్సేపు ఉండు మీనాక్షి, ఈ పాట చాలా బావుంటుంది విందాం" అన్నాడు

అదే సమయమనుకుని "ఏడిసిందిలే మీనాక్షి — మీ ఆయనకి రూపాయిన్నరపెట్టి కొన్నాం కదా పూర్తిగా అనుభవిద్దామని లే యావ ! వెధవ పాటలు ! సినిమా నాకు పిచ్చి బోరుగా ఉంది" అంటూ ఆమెతో కబుర్లలోకి దిగాడు.

ఇద్దరూ చిన్ననాటి ముచ్చట్లలో మునిగి పోయారు. భాస్కరం మాత్రం ఇవన్నీ పట్టించు కోనట్టు సిగరెట్టు కాల్చుకుంటూ సినిమా చూస్తున్నాడు

సినిమా అయిపోయాక "ఇదేం మనిషోగాని బావా, ఈయనతో సినిమాకి వచ్చామంటే ఇంతే ! ఉండుండి బిగుసుకుపోతారు—ఏమన్నా అంటే పాటలుట ! అకాడికి కలిసిరావడం దేనికో ?" అంది చిరుకోపంతో మీనాక్షి .

"కొందరికి సోషల్‌గా మాట్లాడటం చేత కాదు మీనూ—అది వాళ్ల తప్పుకాదు పాపం ! మనం వాళ్లని చూసి జాలిపడాలి అంతే ! .... నీకు జ్ఞాపకం ఉందీ మనిద్దరం ఈ ఊళ్లోనే ఒక సారి పెళ్లివందిట్లో నుంచి దొంగతనంగా పారి పోయి సినిమాకి వెళ్ళాం—ఆనాటి ఒక్క ముక్క చూస్తే ఒట్టు మిస్టర్ భాస్కర్ ! ఆనాటి కబుర్లు" నవ్వాడు సుందరం.

మీనాక్షికి గుర్తొచ్చింది కాని భర్తవంక చూసి తల వంచుకుంది.

భాస్కరం మాట్లాడకుండా నడవసాగాడు.

మర్నాడు భాస్కరం ఆఫీసుకని బయలుదేరు తుంటే "బావ ఉండే ఈ రెండురోజులూ శలవుపెట్టరాదుటండీ — సరదాగా గడపచ్చు" అంది మీనాక్షి.

బూట్లు వేసుకుంటూ "లేదు మీనాక్షి, సరిగ్గా దురదృష్టవశాత్తు ఇన్‌స్పెక్షన్ ఒకటి రాబో తోంది ! అందుకని గంట పర్మిషన్ ఇచ్చేందు క్కూడా ఒప్పుకోవడంలేదు నేను నాకింది 'ఎల్. డి. సీ' లకి. ఇక నేను వెళ్లకపోతే ఏం బావుంటుంది చెప్పు ?" అన్నాడు భాస్కరం.

సుందరం నవ్వేశాడు. అతనికి భాస్కరాన్ని చూస్తుంటే నవ్వులాటగా ఉంటుంది. అది ఎందు వల్లనో అతనికే తెలియదుగాని భాస్కరాన్ని సాధ్యమయినంతవరకు అవమానపరుద్దామని, హేళన చేద్దామని అతని కోరిక. అందుకనే—

"అవును మీనా, మా లాట్‌లో అకౌంట్సు చూసేందుకు కొంతమంది గుమాస్తాలున్నారు. పాపం వాళ్లని చూస్తే జాలివేస్తుంటుంది నాకు. జేబులనిండా సిరామరకలు, చేతులకి సిరా మర కలు. మా డైరెక్టర్ వాళ్ళని శలవడిగితే మీన మేషాలు లెక్కెడతాడు. ఇక మాలాంటివారుఎక్కో ట్నేపి ఫోనులో చెబుతేచాలు ఇవాళరాలేనని !"

"అవునండి వెధవ గుమాస్తాజీవితం ఇంతే !" అన్నాడు భాస్కరం తన్ని తనే అసహ్యించు కుంటున్నట్టు.

"అంతటి ఉద్యోగం చేయకపోతే ఏమో ?" అంది చిరాగ్గా మీనాక్షి.

—39 వ పేజీ చూడండి

కాని తద్వారా భార్యల మనస్సులో అశాంతి కలుగ జేస్తున్నామని అనుకోరు. ఉట్టి నిరర్థకపు బతుకులు వీళ్లవి.

"మా లాబ్‌లో అయిదు దాటాక ఎవ్వరూ ఉండరు. లేకపోతే ఇంటికొచ్చి చేసే మహా కార్యం నాకేమిలేదు కాబట్టి అలా రోడ్లు మ్మట తిరిగి భోజనం ఏద్చి వీలుంటే సినిమా ఆఘోరించి ఏ అర్ధరాత్రికో ఇంటికి చేరుకుంటాను .... "

అతనలా మాట్లాడుకుపోతున్నా మీనాక్షి మాత్రం మౌనంగానే ఉండిపోయింది. రెండు గేము లయాక టైము చూసుకుంది.—

"అప్పుడే పదకొండయింది బావా, ఇక నాపేద్దాం!" అని తను లేచి బోర్డు సర్ది గదిలోకి వెళ్లిపోయి పడుకుంది.

పడుకుందన్నమాటేగాని ఒకపట్టాన నిద్ర రాలేదు. తెనెటేగల్లా ఆలోచనలు ముసురుకుంటున్నాయి .... తన గతజీవితం, అప్పుడు తను కలలుకన్న భవిష్యత్తుతో ఇప్పటి జీవితం పోల్చుకుంటే ఏదో పోగొట్టుకున్నట్టు అనిపించింది. బుగ్గలు తడిసిపోయాయి .... ఆలోచనలతో తల, ఒళ్లుకూడా వేడెక్కిపోయాయి. అలాగే కళ్లు మూతపడ్డాయి. కలలోకి జారిపోయింది—

తను భాస్కరంచేయి పట్టుకుని నేలమీద నిలబడుంది. చుట్టూ ఏవో ముళ్ళు, పొదలు— దుర్గంధం వ్యాపించి ఉన్నాయి. అయినా అతని చేయి గట్టిగా పట్టుకుని ధైర్యంగా నిలబడి ఉంది వాటన్నిటినీ లెక్కచేయకుండా.

ఇంతలో ఎక్కడినుంచి వచ్చాడో సుందరం— భాస్కరంచేతిలో నున్న తనచేతిని బలవంతంగా విడిపించి తను పుచ్చుకుని తనతో ఆకాశంలోకి లాక్కుపోసాగాడు. తనేమీ మాట్లాడకుండా అలానే ఉండిపోయింది. తనతో ఏవేవో చెబుతున్నాడు సుందరం. ఆకాశంలో మిలమిల్లాడుతున్న తారలు, సగం మాత్రం ప్రకాశిస్తున్న చంద్రుడు — ఏవేవో చూపించుతున్నాడు. "ఇలా వెళ్లగా వెళ్లగా అవన్నీ మనకి అందుతాయి" అంటున్నాడు. తను నిజమేననుకుని ఆశపడింది.

అంతలో ఎవరో అప్సరస — చాలా అందంగా ఉంది — మెల్లిగా పైనుంచి దిగిరాసాగింది. ఆమెని చూడగానే సుందరంముఖంలో ఆనందం కమ్ముకోవడం చూసింది తను. తన చేతిని గట్టిగా పట్టుకున్న అతనిచేయి పట్టు విడిపోతోంది. తనకి భయంవేసింది. కిందికి చూస్తే ఎక్కడోదిగా కనబడుతోంది భూమి. కళ్లు తిరిగి అతనిచేయి గట్టిగా పట్టుకోబోయింది. కాని—

అప్సరస వచ్చి తన చేయి అలా అందంగా చాచింది సుందరంకేసి. అంతే—తనచేతిని విదిలించుకుని రెండుచేతులూ ఆమెవైపు చాపాడతను.

తనకి కళ్లుతిరిగి మూతలు పడిపోయాయి. పడిపోతోంది తను. ఏ భూమిమీదనయితే ముళ్ళు, దుర్గంధం చూసి అసహ్యించుకుందో వాటి మీదికి పడిపోతోంది. ఒళ్ళంతా ముళ్ళు గుచ్చుకుంటాయి. నరకయాతనతో మరణిస్తుంది. అంతే ఆలోచనలుకూడా ఆగిపోయాయి.

కళ్ళుతెరిచి చూసేసరికి భాస్కరం తన్ని చేతుల్లో ఎత్తుకుని పొదివి పట్టుకుని ఉన్నాడు!

# తెల్లవారింది

"నేను చావలేదూ ?" అంది ఆశ్చర్యంగా!

"నేనుండగానే !" అని నవ్వి "నిన్ను అతను క్రిందపడేస్తాడని తెలిసే పట్టుకునేందుకు కాచుకుని ఉన్నాను" అన్నాడు భాస్కరం.

తను ఏడుస్తూ "నన్ను క్షమించండి. మిమ్మల్ని అర్థంచేసుకోలేకపోయాను. ఎండమావుల్ని చూసి భ్రమించాను" అంటూ అతని మెడకి చుట్టుకుపోయింది.

ఉలిక్కిపడి నిద్ర లేచింది మీనాక్షి. కళ్ళు తెరిచి చూసింది—

ఎర్రటి కళ్లలో తనమీదికి వంగి తన ముఖంలోకి చూస్తున్నాడు సుందరం!

కలవరపడిపోయింది మీనాక్షి. గబుక్కున లేచి కూర్చుని "ఆయన్నిగురించి పీడకల వచ్చింది బావా! ఆయన నిజంగా మంచివారు! నాలో ఎన్ని లోపాలున్నా క్షమించగల విశాలహృదయం ఆయనది. పసిపిల్లడంత అమాయకుడు. నా కాల్లో ముల్లుగుచ్చుకున్నా సహించలేరు. పాపం ఆఫీసులో రాత్రింబవళ్ళు చాకిరీచేసినా ఎవరికోసం —

నాకోసం! నా సుఖంకోసం! ఆయనకి వచ్చేది తక్కువజీతమే అయినా అదే చాలు మా సంసారం ఆనందంగా గడపటానికి. ఆయనలో ఇంకో మంచి గుణం తెలుసా— తను లోపల ఎంత బాధపడుతున్నా బయటకుమాత్రం చిరునవ్వు నవ్వుతుంటారు! .... నువ్వొచ్చినప్పటినుంచి చూస్తున్నాను—ఆయన్ని, ఆయన ఉద్యోగాన్ని హేళన చేస్తున్నావు. అది నాకు చాలా కష్టం కలిగించింది. నేను అటువంటిది సహించను కూడా" అంటూ మంగళసూత్రం పమిటచాటునుంచి తీసి కళ్ల కద్దుకుంది.

తెల్లబోయాడు సుందరం ఊహించని ఈ పరిణామానికి! గిరుక్కున వెనక్కి తిరిగాడు.

"ఇంతకీ గదిలోకి ఎందుకు వచ్చిందీ అడగలేదు నేను. నీగదిలో మంచినీళ్లు పెట్టాను — నీకు కనబడలేదు గావును. నేను వచ్చి ఇవ్వమంటావా ?" అంటూ లేచింది.

కాని ఆమెమాట వినిపించుకోకుండా గదిలోంచి బయటికి వెళ్లిపోయాడు సుందరం.

నిట్టూర్చి తలుపు గడియవేసి దేవుడికి సుస్ఫూర్తిగా మనస్సులోనే చేతులు జోడించింది తరువాత తృప్తిగా నిద్రపోయింది.

లోపలికి అడుగుపెట్టిన భాస్కరం ఇల్లంతా కడిగి ముగ్గులుపెట్టి ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు. హాల్లో చుట్టూ చూశాడు—కాని ఎవరూ కనబడలేదు. టేబుల్‌మీద మాత్రం ఒక కాగితం గాలికి రెపరెపలాడుతూ పైన పెట్టిన బరువుకి తలఒగ్గి ఉంది. తీసుకుని చదివాడు.

మీనాక్షికి,

నాకుగల అహంకారం ఈనాటితో పోయింది. ఒకసారి మనసిచ్చాక స్త్రీ జీవితాంతం మనసా అతనిదే అన్న భ్రాంతితో ఇక్కడికి వచ్చాను. వీలైతే నిన్ను నావెంట తీసుకుపోవాలని కూడా నా ఉద్దేశ్యమేమో నాకే తెలియదు. కాని ఒక నగ్నసత్యాన్ని తెలియజేశావు. నీ హృదయంలో భర్తకి తప్ప మరొకరికి స్థానం ఉండదని, ఎన్ని లోపాలున్నా అతనే నీకు సర్వస్వమనీనూ.

జీవితంతో విసిగిపోయాను. నా గమ్యమేదో నాకే తెలియదు. భాస్కరం చాలా అదృష్టవంతుడు. అతనిమీద ఈర్ష్యవలన అతన్ని హేళనగా మాట్లాడాను. క్షమించగలడని తెలుసు.

నిన్ను నా సోదరిగా భావించి ఈ కాగితంమీద ఎత్తిపెట్టిన వాచి నీకు వివాహ కానుకగా ఇస్తున్నాను. నా కోరిక కాదనకు. మళ్లీ మీ ఇంటికి వస్తాను శలవు.

సుందరం.

నిట్టూర్చి తలెత్తి ఎదురుగా చూశాడు భాస్కరం.

పెద్దబొట్టు పెట్టుకుని పట్టుచీర కట్టుకుని వచ్చింది మీనాక్షి.

ముగ్ధుడయిపోయాడు భాస్కరం "ఈ ఉత్తరం చదివావా ?" అన్నాడు నవ్వుతూ.

"చదవనక్కరలేదు. చించి అవతల పారేయండి" అంటూ అతనికి దగ్గరగా వచ్చింది.

ఆమెను హృదయానికి హత్తుకుని తలంటుకున్న ఆమె జుట్టులోకి చేయి పోనిచ్చి "నిజంగా నేను అదృష్టవంతుణ్ని మీనా! నిన్ను చేసుకుందామనుకున్నప్పుడు కొంతమంది అన్నారు నాతో — "ఆ అమ్మాయి వాళ్ళబావతో ఎలా తిరిగిందో తెలుసా ? అతన్ని తప్ప ఇంకొకరిని చేసుకోనని నిష్కర్షగా చెప్పిన ఆ పిల్లని చేసుకుంటానంటున్నావు ఆలోచించుకో" అని. కాని నాకు ఆడవాళ్ళమీద నమ్మకముంది. పశ్చాత్తాపడవలసిన అవసరమూ రాలేదు" అన్నాడు ఆమె కళ్లలోకి చూస్తూ.

డ్రాయరుమీది పెట్టెలోంచి వాచి తీసి "నిన్ను చేసుకున్ననాడే నా జీవితంలో చీకటి పోయి తెల్లవారింది. మీ బావకి జీవితమే తెల్లవారింది. అతను వెతుక్కుంటున్న మనశ్శాంతి అతనికి కలిగించమని భగవంతుణ్ని ప్రార్థిద్దాం. మీ కొత్త న్నయ్య బహుమానం పెట్టుకోవూ ?" అన్నాడు.

ఆమె ఎడంచేయి చూపింది. అతను ఆమె చేతికి వాచి పెట్టి దగ్గరకు తీసుకున్నాడు. మీనాక్షి అతని హృదయంమీదికి వాలిపోయింది.

తెరిచిఉన్న తలుపులగుండా అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడి కిరణాలు దూసుకువచ్చి వాళ్లని వెలుగులో ముంచేశాయి. ★

---

"ఆ పెద్దమనిషి చూడు పనీ పాటా లేకుండా రోడ్డు ప్రక్కన ఎలా పడుకున్నాడో" కిటికీలోంచి చూస్తూ అన్నాడు తాతారావు తన తోటి గుమాస్తాతో.

"నిజమే కాని, ముందు నువ్వు బల్లమీదనుంచి నీ కాళ్లు తీసి ఆ మాట అను!" అతడు చల్లగా అంటించాడు.

యం. సత్యనారాయణ (అనంతపురం)

---